క్లుప్తంగా

క్రీడలతో మానసికోల్లాసం



చిట్యాల: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని సీఐ దాసారపు వేణుచందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రీడలకు ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులు క్రీడలలో రాణిస్తూ చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు ఎంతో అనుభూతినిస్తుందన్నారు. విద్యార్థులు క్రీడలతో పాటు చక్కగా చదువుకోవాలని తెలిపారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జంగిలి రమేష్ , ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా సుదర్శన్



మంగపేట: ఇన్‌చార్జ్ ఎంపీడీఓ(ఎఫ్ఏసీ)గా ఆలేటి సుదర్శన్‌ను నియమిస్తు కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న కర్నాటి శ్రీధర్ ఈనెల 3న అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో ఆయన స్థానంలో మంగపేట ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సుదర్శన్‌ను ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా నియమించారు. దీంతో ఆయన బాధ్యతలు చేపట్టడంతో మండల స్పెషలాఫీసర్ తుల రవి, కార్యాలయం ఉద్యోగులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

చేయూత



టేకుమట్ల: మండలంలోని దుబ్యాల గ్రామానికి చెందిన ఆరుముళ్ల రవీందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి అంబేడ్కర్ యూత్ సభ్యులు పరామర్శించి, 50కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంగి రాజశేఖర్, సంగి మధు, కల్యాణ్, రాజు, మోరె పవన్, సంగి సందీప్, సంగి పాల్, గోసిగంటి సాగర్, దైనంపల్లి ప్రశాంత్, సంగి విజయ్, లెనిన్, రత్నాకర్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు చెక్కుల పంపిణీ

మల్హర్: మండలంలో మంజూరైన 45 కల్యాణలక్ష్మి చెక్కులను నేడు(శుక్రవారం) పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తాడిచర్ల ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 10:30 గంటలకు ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించినట్లు వెల్లడించారు. చిన్నతూండ్ల గ్రామానికి 2, కొండపేటకు 7, మల్లారంకు 6, నాచారానికి 2, పెద్దతూండ్ల 5, రుద్రారం 3, తాడిచర్ల 17, వల్లెకుంట 1, ఎడ్లపల్లి 2 వచ్చినట్లు తెలిపారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

రేగొండ (కొత్తపల్లిగోరి): మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో గుడుంబా తయారు చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు రేగొండ పోలీసులు దాడులు నిర్వహించారు. అక్రమంగా నిల్వ ఉంచిన 20 లీటర్ల గుడుంబా, 350 లీటర్ల బెల్లం పానకం స్వాధీనం చేసుకున్నారు. గుడుంబా తయారీకి పాల్పడిన బానోతు లక్ష్మి, బోడ రాజ్యలక్ష్మి, బోడ రామ్ సింగ్, అజ్మీరా రాజక్కపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

అక్రమ నిర్మాణాలను నిలిపేయాలి

కాటారం: మండలంలోని దేవరాంపల్లి, రేగులగూడెం, శంకరాంపల్లి శివారుల్లో ప్రభుత్వ భూముల్లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంథెన చిరంజీవి ఒక ప్రకటనలో అధికాలను డిమాండ్ చేశారు. పలువురు భూ స్వాములు, ప్రభుత్వ ఉద్యోగులు తమ పరపతిని ఉపయోగించుకొని అక్రమ నిర్మాణాలకు తెరలేపారని ఆరోపించారు. పేదలు, దళిత బహుజనులు ఎవరైన ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుంటే వెంటనే తొలిగించే అధికారులు ఈ అక్రమ నిర్మాణాలపై ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టకపోతే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

కొత్తగూడ: డీసీసీ బ్యాంకు సేవలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నోడల్ అధికారి రజిత కోరారు. మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన వినియోగదారుల అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. మిగతా బ్యాంకులతో పోలిస్తే రైతులకు తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వడం, ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఎక్కువ వడ్డీని ఇస్తున్నట్లు వివరించారు. కల్యాణి, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

మంగపేట: దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



వెంకటాపురం(కె)లో..



ఏటూరునాగారంలో..



గ్రామాల్లో కొనసాగుతున్న 'ప్రజాపాలన'



ములుగు రూరల్: మహ్మద్‌గౌస్‌పల్లిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు, సర్పంచ్ శైలజ

ములుగు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన గ్రామ సభల్లో సంక్షేమ పథకాలకు ప్రజలు దరఖాస్తులు చేసుకోవాలని మహ్మద్‌గౌస్‌పల్లి సర్పంచ్ శైలజసురేష్ అన్నారు. గురువారం సర్పంచ్ గ్రామసభ ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలకు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, ఎంఈఓ దివాకర్, ఏఓ జితేందర్, సీసీ శ్యామ్, విజయలక్ష్మి, ఎంపీటీసీ జన్నారపు శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి హుస్మాన్ అంగన్‌వాడీ టీచర్లు దేవిక, రజిత తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ప్రజాపాలన గ్రామసభలు మండలంలో కొనసాగుతున్నాయి. గురువారం మండల పరిధిలోని ఎదిర, బర్లగూడెం, సూరవీడు, వెంకటాపురం పంచాయతీల్లో అధికారులు ప్రజాపాలన గ్రామసభలను ఏర్పాటు చేశారు. ఈ గ్రామసభల్లో ప్రజలు దరఖాస్తులు అందజేసేందుకు భారీగా తరలివచ్చారు. మండల కేంద్రంలోని వెంకటాపురం మేజర్ పంచాయతీలో ప్రజలనుంచి వచ్చే దరఖాస్తులను స్వీకరించేందకు రెండోవ రోజు సైతం పది కౌంటర్లను అధికారులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అడ్డూరి బాబు, తహసీల్దార్ సమ్మయ్య, ఎంపీఓ హనుమంతరావు, వ్యవసాయ శాఖ అధికారి నర్సింహారావు, పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్, రాజు తదితరులు ఉన్నారు.

వాజేడు: మండల పరిధిలోని చెరుకూరు, ధర్మవరం, మొరుమూరు, చంద్రుపట్ల గ్రామ పంచాయతీల్లో ప్రజాపాలన కార్యక్రమాలను మండల ప్రత్యేకాధికారి సర్దార్‌సింగ్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ శ్రీకాంత్ నాయుడు, ఎంపీడీఓ విజయల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ప్రజల నుంచి భారీ సంఖ్యలో దరఖాస్తులు రావడంతో అధికారులు వాటిని తీసుకున్నారు. ఐదు గ్యారంటీ పథకాలకు దరఖాస్తులను చేసుకున్న ప్రజలకు అధికారులు రసీదులను అంద జేశారు.

మంగపేట: మండలంలో ప్రజా పాలన గ్రామసభల్లో పథకాల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం గురువారం ప్రశాంతంగా సాగింది. మండలంలోని తిమ్మంపేటలో 838, మల్లూరులో 118, కొత్తమల్లూరులో 118, వాడగూడెంలో 230, దరఖాస్తులను స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. అదే విదంగా రేషన్ కార్డులు ఇతర పథకాల మంజూరు కోసం నాలుగు గ్రామాల్లో 330 మంది నుంచి జనరల్ దరఖాస్తులు వచ్చినట్లు మండల స్పెషలాఫీసర్ తుల రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ తుల రవి, తహసీల్దార్ బైరి వీరస్వామి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఆలేటి సుదర్శన్, డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర్‌రావు, ఎంపీఓ మమత, ఆర్ఐ కుమారస్వామి, ఈజీఎస్ ఏపీఓ సునీత, ఐకేపీ, ఈజీఎస్, ట్రాన్స్‌కో తదితర శాఖల సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు, పంచాయతీ కార్యదర్శులు వెంకటరమణ, రాజేష్, రాజు,సలీం తదితరులు పాల్గొన్నారు.



మంగపేట: కొత్తమల్లూరులో..

ఏటూరునాగారం: ఆరు పథకాల అమలు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం, నాయకులు కృషి చేస్తారని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇర్సవడ్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు రఘు, మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ అయూబ్ ఖాన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లోని ప్రజాపాలన కార్యక్రమానికి నాయకులు హాజరై దరఖాస్తులను ప్రజలతో కలిసి అధికారులు, సిబ్బందికి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్‌తో పేదల అభివృద్ధి సాధ్యమన్నారు. ఎర్రబెల్లి మనోజ్ కుమార్, చెన్నూరు బాలరాజు, ఖలీల్ ఖాన్, ముక్కెర లాలయ్య, వావిలాల నరసింహారావు, వావిలాల ఎల్లయ్య, సరికొప్పుల శ్రీను, రమేష్, రంజిత్, నాగమణి, సరిత పాల్గొన్నారు.

రాజుపేటను మండలం చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న వినోద్

ఏటూరునాగారం: మండలంలోని రాజుపేటను మండలంగా చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్కకు ఆదివాసీ గ్రాడ్యుయేషన్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కెక్కం వినోద్ గురువారం మండలంలోని హైదరాబాద్‌లోని తెలంగాణ సెక్రటేరియట్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో అనేక మార్లు రాజుపేటను మండలం చేయాలని గత ప్రభుత్వానికి అందించినప్పటికీ ఎలాంటి ఫలితం లేదన్నారు. మంత్రి స్పందించి ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. అలాగే రాజుపేట మండలం కోసం ఉద్యమ కార్యాచరణ కూడా చేపడుతామన్నారు.

విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ



వెంకటాపురం(కె): దుప్పట్లు అందజేస్తున్న జెడ్పీటీసీ పాయం రమణ

వెంకటాపురం(కె): మండల పరిధిలోని టేకులబోరు, మొర్రవానిగూడెం, బర్లబొంద, ఆలుబాక, రామచంద్రాపురం ఎదిర గ్రామాల్లో గురువారం గ్రేస్ హోమ్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు దుప్పట్లు, రగ్గులు, నిత్యావసర సరుకులను జెడ్పీటీసీ పాయం రమణ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థలు సహాయ సహకారాలు అందివడం అభినందనీయం అన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకోని మరికొందరు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది జెట్టి సామెల్, మురళీధర్ రెడ్డి, ముర్రం రాజేష్, రజిని, జ్యోతి ఉన్నారు.

వాజేడులో..

వాజేడు: మండల పరిధిలోని బొల్లారం, ఆరుగుంటపల్లి గ్రామాల్లోని పేద విద్యార్థులకు గురువారం ఎంపీపీ శ్యామల శారద చేతుల మీదుగా దుప్పట్లు, స్వెటర్లు, గిఫ్ట్ ప్యాకెట్స్‌ను గ్రేస్ సర్వీస్ సొసైటీ ద్వారా పంపిణీ చేశారు. చైల్డ్ కేర్ సిబ్బంది మురళీదర్ రెడ్డి, సామెల్, కంతి శ్యామ్ ఉన్నారు.

7న కంటి వైద్యశిబిరం

భూపాలపల్లి అర్బన్: ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 7న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో కంటి వ్యాధి సమస్యలతో బాధపడుతున్న వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో నిర్వహించే క్యాంపులో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, అవసరం ఉన్న వారికి కంటి ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు.

విత్తనాలు మొలకెత్తేలా చూడాలి



నర్సరీ పనులను పరిశీలిస్తున్న అధికారులు

కాటారం: హరితహారంలో భాగంగా గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన నర్సరీల్లో నాటిన ప్రతీ విత్తనం మొలకెత్తేలా జాగ్రత్త వహించాలని మండల ప్రత్యేక అధికారి సంజీవ్‌రావు, ఎంపీడీఓ శంకర్‌నాయక్ సూచించారు. మండలంలోని చింతకాని, ఇబ్రహీంపల్లి గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన నర్సరీలను గురువారం అధికారులు పరిశీలించారు. మట్టి, ఎరువులు కలిపి పాలిథీన్ బ్యాగుల్లో నింపే విధానంపై ఆరా తీశారు. విత్తనాలు కొనుగోలు చేసి మట్టి నింపిన బ్యాగుల్లో నాటాలని ఆదేశించారు. విత్తనాలు మొలకెత్తడం కోసం రెండు పూటలా నీటిని పట్టించాలని, ప్రతి గ్రామానికి కేటాయించిన టార్గెట్ ప్రకారం పాలిథీన్ బ్యాగులను నింపి మొక్కల పెంపకం చేపట్టాలని పేర్కొన్నారు. నర్సరీల నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

భవన నిర్మాణానికి ఏర్పాట్లు



పనులను పరిశీలిస్తున్న జర్నలిస్టులు

ఏటూరునాగారం: మండల కేంద్రంలో నూతనంగా ప్రెస్ క్లబ్ భవనం నిర్మాణం కోసం కావాల్సిన ఏర్పాట్లు చేసినట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అఫ్జల్, ప్రధాన కార్యదర్శి అలువాల శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ కోసం కేటాయించిన స్థలంలో భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులతో నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. జర్నలిస్టులు ఐక్యతతో సమస్యలు పరిష్కరించుకోవాలని, ప్రభుత్వం నుంచి వచ్చే ఫలాలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

చలిమంటలు కాగొద్దు



అవగాహన కల్పిస్తున్న భాస్కర్‌రావు

మంగపేట: చలిమంటలతో అనేక అనర్థాలు ఉన్నాయని చలిమంటలు కాగొద్దని మందపు దుస్తులు ధరించాలని రాజుపేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం రావుల భాస్కర్‌రావు అన్నారు. రాజుపేట, వాడగూడెం, రమణక్కపేట గ్రామాలకు వెళ్లి చలి మంటలతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఒకరోజు చలిమంట వద్ద కూర్చుని పొగ పీల్చడం వల్ల 50 సిగరెట్లు తాగిన దానితో సమానమన్నారు. చలిమంటల పొగలో కార్బన్ మోనాక్సైడ్, కార్బన్‌డైయాక్సైడ్, సల్ఫర్ డైయాక్సైడ్ వాయువులు వెలువడుతాయన్నారు. చలిమంటల ద్వారా తాత్కాలిక ఉపశమనం తప్ప శాశ్వతంగా అనేక నష్టాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు సోలార్ లైట్ల పంపిణీ



సోలార్ లైట్లు, సరుకులను అందజేస్తున్న రాజు, సాయిబాబు

మంగపేట: మండలంలోని బ్రాహ్మణపల్లి సమీపం అటవీ ప్రాంతంలో నివసిస్తున్న కేశవాపూర్ గొత్తికోయ కుటుంబాలకు వనవాసీ కల్యాణ పరిషత్ ఆధ్వర్యంలో సోలార్ లైట్లు, నిత్యావసర సరుకులను గురువారం పంపిణీ చేశారు. గత పదేళ్ల క్రితం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మాజిల్లా నుంచి 21 గొత్తికోయ కుటుంబాలు వలస వచ్చి జీవనం సాగిస్తున్నారు. గూడానికి కరెంటు సౌకర్యం లేకపోవడంతో ఆయా కుటుంబాలకు ఇంటికి ఒకటి చొప్పున సోలార్ లైట్లతో పాటు బియ్యం, కందిపప్పు, చక్కర, పసుపు, కారం, ఉప్పు, అటుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వనవాసీ కల్యాణ పరిషత్ మండల ప్రముఖ్ పోలెబోయిన రత్నకుమారి, శ్రీను, జిల్లా క్రీడా ప్రముఖ్ సోలం సాయిబాబు, ములుగు జిల్లా సంఘటన మంత్రి నూనె రాజు పాల్గొన్నారు.

'చర్య తీసుకోవాలి'

చిట్యాల: మండలంలోని శాంతినగర్‌లో ఉన్న పత్తి మిల్లులోని సీసీఐ అధికారులపై చర్య తీసుకోవాలని మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన రైతు గొపగాని వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తన 45 క్వింటాళ్ల పత్తిని మిల్లుకు తరలించగా అక్కడి సీసీఐ అధికారులు మ్యాచరింగ్(తేమశాతం) చూసి 8శాతం వచ్చిందని తెలిపారని తెలిపారు. కాగా సీసీఐ అధికారులు మిల్లు యాజమానితో కుమ్మకై ఒక క్వింటా పత్తిని కట్ చేసినట్లు ఆరోపించారు. ఎందుకు తీశారని అడుగగా తనపై దురుసుగా ప్రవర్తించారని తెలిపారు. అలాగే కొంత మంది రైతుల వద్ద నుంచి ఇలాగే సీసీఐ అధికారులు మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులపై మోసం చేస్తున్న అధికారులపై, మిల్లు యాజమానిపై తగు చర్యలు తీసుకోవాలని అధికారులను, కలెక్టర్‌ను కోరారు.

మత్తు పదార్థాలకు బానిసకావొద్దు



మహాముత్తారం: మాట్లాడుతున్న సీఐ రంజిత్‌రావు



మొగుళ్లపల్లి: మాట్లాడుతున్న ఎస్సై శ్రీధర్



టేకుమట్ల: మాట్లాడుతున్న ఎస్సై గట్ల సుధాకర్



రేగొండ: మాట్లాడుతున్న ఎస్సై శ్రీకాంత్

మహాముత్తారం: యువత మత్తు పదార్థాలకు బానిసకావొద్దని కాటారం సీఐ రంజిత్‌రావు అన్నారు. గురువారం మహాముత్తారం పోలీస్ స్టేషన్ సందర్శించిన ఆయన డొబ్బలపాడ్‌లో విద్యార్థులకు డ్రగ్స్, గంజాయిలాంటి మత్తు పదార్థాలు తీసుకోవడం వలన జరిగే అనర్థాల గురించి వివరించారు. వాటిని వాడి విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి అమ్మిన సేవించిన వారిపై పీడీయాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయిని విక్రయించే వారి వివరాలు పోలీసులకు తెలియ పర్చాలని యువతకు సూచించారు.

చిట్యాల: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సీఐ దాసారపు వేణుచందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విద్యార్థులకు, క్రీడాకారులకు మాదకద్రవ్యాల నిర్మూలన, డ్రగ్స్, మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలిపారు. యువకులు తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. మండలంలో ఎక్కడైనా డ్రగ్స్ అనే విషయం తెలిసిన పోలీసలుకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నీలిమారెడ్డి, సరళదేవి, పోలీస్ సిబ్బంది అస్లాం జాని, నవీన్, లింగన్న పాల్గొన్నారు.

టేకుమట్ల: మత్తు పదార్థాలకు బానిస కాకుండా విద్యార్థులు సన్మార్గంలో నడుస్తూ ఉన్నత విద్యను అభ్యసించాలని ఎస్సై గట్ల సుధాకర్ అన్నారు. గురువారం పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు సన్మార్గంలో వెళ్లేందుకు ముందుగా మంచి స్నేహాన్ని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సదయ్య, ప్రకాశ్, మోజేస్, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు కవిత, తోట మహేందర్, తిరుపతి, వింధ్యారాణి, పంకజ, చైతన్యరెడ్డి, రూపశ్రీ, రహీమా, తిరుపమల, బుచ్చిరాములు, నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

రేగొండ: విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను చేరుకోని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల విద్యార్థులతో రేగొండ పోలీసులు గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు సెల్ ఫోన్ వాడకం తగ్గించి, ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని చేరే వరకు విశ్రమించవద్దన్నారు. ప్రిన్సిపాల్ శీలారమణి, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: గంజాయి మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఎస్సై శ్రీధర్ అన్నారు. గురువారం మండలంలోని కోర్కిశాల గ్రామంలోని మోడల్‌స్కూల్‌లో గంజాయి మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారని, డ్రగ్స్ గంజాయికి బానిసై వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. అలాగే సైబర్ నేరాల పట్ల యువత, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇరువురి అరెస్టు

మహాముత్తారం: ఎస్సీ ఎస్టీ కేసులో ఇద్దరిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మాదారం గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ అల్లాఉద్దీన్, షఫీఉద్దీన్‌తోపాటు, మరో ముగ్గురు 30నవంబర్ 2023న ఎన్నికల సమయంలో మాదారం పోలింగ్ కేంద్రాల వద్దకు వెళ్లి ఎన్నికల సిబ్బందితోపాటు విధులు నిర్వహిస్తున్న బీఎల్ఓ బీమక్క విధులకు ఆటంకం కలిగిస్తూ కులంపేరుతో దూషించారు. దీంతో బీమక్క ఫిర్యాదు మేరకు మహాముత్తారం పోలీసులు కేసు నమోదు చేశారు. పూర్తి విచారణ అనంతరం గురువారం ఇద్దరిని కోర్టులో హాజరుపరచినట్లు కాటారం డీఎస్పీ రాంమోహన్‌రెడ్డి తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత



నగదు అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

మంగపేట: మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన కోరుకొప్పుల సత్యానికి మూడేళ్ల క్రితం హైబీపీ రావడంతో కాలు చెయ్యి పడిపోయింది. కుటుంబ సభ్యులు రూ.7 లక్షల వరకు అప్పుచేసి వైద్యం చేయించినా ప్రయోజనం లేకుండా పోయింది. సత్యం మంచానికి పరిమితం కావడంతో అతడి భార్య కూలీ పనులు చేస్తూ ఇద్దరు ఆడపిల్లను చదివిస్తోంది. నిరుపేద కుటుంబం కావడంతో పూటగడవం కష్టంగా మారింది. విషయాన్ని జ్వాల యూత్, ట్రస్ట్ దృష్టికి తీసుకురావడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించి దాతల ద్వారా సేకరించిన రూ.10,000 నగదు 25 కేజీల బియ్యం గురువారం జ్వాలాయూత్, ట్రస్ట్ అధ్యక్షుడు కోడెల నరేష్ ఆధ్వర్యంలో అందజేశారు. ఉపాధ్యక్షుడు పుల్లంశెట్టి అజయ్, కస్పా ముకుందం, ప్రధాన కార్యదర్శి రాకేష్, సతీష్, సయ్యద్ బాబా పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

వాజేడు: ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ 2024 సంవత్సరం క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఎంఈఓ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు సోలం అనంతరావు, ఇర్ప బాలాజి, రాంభూపతి, తోలెం చిరంజీవి, వంశీ, అమ్మాజి రాణి ఉన్నారు.